తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రఘం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
16 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 71
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

- తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత్ ఎదగాలి
- ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- వికసిత్ భారత్ 2047' నినాదం..
- వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం
- వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణం
- వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
- నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత

న్యూఢిల్లీ

భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో

-మిగతా 2 లో



## రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

- మాఫీ జరగనందువల్లనే రాహుల్ రాష్ట్రానికి రాలేదు
- అప్పుడు కరెంట్ పోతే వార్త..ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో,

-మిగతా 2 లో

## తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం





- ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం
- ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- రుణమాఫీతో రైతన్నల్లో ఆనందం కల్పించాం
- త్వరలోనే రైతు భరోసా కూడా చేపడతాం
- సన్న ధాన్యానికి 5వందల బోనస్ ప్రకటించాం
- అందెశ్రీ జయజయహేను రాష్ట్ర గీతంగా ప్రకటించాం
- సాంస్కృతిక పునరుజ్జీవానికి నాంది పలికాం
- అప్పులకుప్పగా చేసిన రాష్ట్రాన్ని సరిదిద్దుతున్నాం
- అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి..మోయలేని భారం కల్పించం
- నెహ్రూ నుంచి రాజీవ్ వరకు అందరూ దేశాం కోసం కృషి
- నెహ్రూ విధానాలే సస్య విప్లవానికి నాంది పలికాయి
- గోల్కొండ కోట వేదికగా సిఎం రేవంత్ స్వాతంత్ర్య సందేశం

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణలో గత పదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్దరించడంతో పాటు.. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేశామని, అలాగే రైతుభరోసా కూడా త్వరలోనే అందచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు.

-మిగతా 2 లో





## స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో

-మిగతా 2 లో

## కెటిఆర్..మీ నాయన నేర్పిన సంస్కారం ఇదేనా?


- -బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్స్ చేసుకోవాలా
- -గత పదేళ్లుగా క్లబ్బులు, పబ్బుల కల్చర్ ప్రోత్సహించారు
- -తోణం మహిళలకు క్షమాపణలు చెప్పాలన్న సీతక్క

హైదరాబాద్,

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు వేసుకోవచ్చని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అభ్యంతర వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. ఈ అవకాశంపై రాష్ట్రంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తుండగా..

-మిగతా 2 లో



## శభాష్ ..రంగనాథ్

### హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ప్రశంసలు

హైదరాబాద్,

హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ వెనకడుగు వేయకపోవడం పట్ల మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి ప్రశంసించారు. భాగ్యనగర వ్యాప్తంగా హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై మురళి గురువారం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన ఏవీ రంగనాథ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. దీంతోపాటు ఓ పాలనపరమైన సూచన కూడ చేశారు.

-మిగతా 2 లో

## మరో రెండేళ్లలో సీతారామ పూర్తి




### మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ కుమార్ వెల్లడి

భద్రాద్రి కొత్తగూడెం,

సీతారామ ప్రాజెక్టును ఆగస్టు 15, 2026నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి పరీవాహక ప్రాంతం నుంచి కృష్ణా పరీవాహక ప్రాంతానికి నీళ్లు తరలించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వారు ఉద్ఘాటించారు. ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లు ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రులు మీడియాతో మాట్లాడారు. గురువారం సీతారామ ప్రాజెక్టు మూడు పంప్ హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క ప్రారంభించారు. మొదటి పంప్‌హౌస్‌ను

-మిగతా 2 లో



## ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్

నెల్లూరు, నెల్లూరు జిల్లా శ్రీహరికోట నుంచి ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ మొదలయ్యింది. శుక్రవారం షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఉదయం ఉదయం 9.17 గంటలకు నింగిలోకి లాంచ్ చేస్తున్నట్టు ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా నింగిలోకి పంపనున్న ఈఓఎస్ -08 శాటిలైట్ ఉపగ్రహం భూ పరిశీలన చేస్తుందని వివరించారు. ఇందు కోసం ఎస్ఎస్ఎల్వీ -డీ 3 ప్రయోగ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం ప్రయోగించనున్న రాకెట్ల వివరాలను వెల్లడించారు. నవంబర్‌లో గగన్‌యాన్ రాకెట్, నావిక్ శాట్ ప్రయోగం చేస్తున్నట్లు వివరించారు. ఈ ఏడాదిలో పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగం ద్వారా ప్రోబ్ శాటిలైట్ నింగిలోకి వెళ్తుందని అన్నారు. నాసా వారి

-మిగతా 2 లో

## స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

(మొదటి తరువాయి)

స్కిల్స్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. దీని ఏర్పాటు కోసం ఆగస్టు ఒకటో తేదీన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట బేగరికంచెలో సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. ఈ విషయాన్ని విదేశీ పర్యటనలో న్యూయార్క్ లోని ఎన్నారైలతో భేటీలో భాగంగా.. కొత్త స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఉండటానికి ఆనంద్ మహీంద్ర సానుకూలంగా స్పందించారని, కొద్ది రోజుల్లో ఆయన స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఛైర్ పర్సన్ గా ఆయన పేరును ఖరారు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## శభాష్ ..రంగనాథ్

(మొదటి తరువాయి)

'రంగనాథ్ శభాష్.. మంచి పని చేస్తున్నారు. అలాగే ముందుకు సాగండి. ప్రజాప్రతినిధులు చాలా మంది దీనిని సహజంగా తీసుకొని అడ్డగోలుగా ప్రభుత్వ, చెరువు శిఖం భూములను ఆక్రమిస్తున్నారు. గత పాలకులు మేం తింటాం మీరు తినండి అని అందరిని దొంగలుగా మార్చారు. లక్షల కోట్ల భూములను, ప్రాణాలను రక్షించే చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలి' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కి తెలంగాణ సీఎంవో, డీజీపీ అధికారిక ఎక్స్ అకౌంట్లను ట్యాగ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రంగనాథ్‌కి పూర్తి ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. మనం విధుల్లో పారదర్శకంగా ఉండడమే కాదు ఉన్నట్టు కూడా కనిపించాలని, ఇది రంగనాథ్‌కి తాను ఇస్తున్న అడ్మినిస్ట్రేటివ్ టిప్ అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి హైడ్రాని మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.హైదరాబాద్ వ్యాప్తంగా హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా వ్యతిరేకిస్తున్నారు. ఆగస్టు 13న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథపై తీవ్ర విమర్శలు చేయగా, నిన్న ఎంఐఎం కార్పొరేటర్లు హైడ్రా తీరుపై మేయర్, కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

### ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్

(మొదటి తరువాయి)

నిస్సార్ ప్రయోగాన్ని వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ, ఎం కె3, ఎల్వీఎం 3 రాకెట్ ప్రయోగాల ద్వారా నింగిలోకి విభిన్న ఉపగ్రహాలు పంపనున్నట్లు వివరించారు. మరో ఏడాదిలో రాడార్ ఇమేజింగ్ శాటిలైట్, జియో ఇమేజింగ్ శాటిలైట్, టెక్నాలజీ డెవలప్‌మెంట్ శాటిలైట్, టీడీఎస్ రాకెట్ ప్రయోగాలకు సిద్ధమవుతుందని ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు.

## మరో రెండేళ్లలో సీతారామ పూర్తి

(మొదటి తరువాయి)

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించగా, ములకలపల్లి మండలం కమలాపురం వద్ద మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే పూసుగూడెంలో సీతారామ ప్రాజెక్టు రెండో పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. 'గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీతారామ ప్రాజెక్టు డీపీఆర్ చూస్తే 39శాతం పనులు మాత్రమే చేసినట్లు తెలుస్తోంది. కమీషన్లకు కక్కుర్తి పడి ప్రాజెక్టుకు మోటార్లు పెట్టారు. గత ప్రభుత్వం కుక్క గోతులు తవ్వింది తప్ప డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వలేదు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో రిజర్వాయర్ నిర్మించడం

## కెటిఆర్..మీ నాయన నేర్పిన సంస్కారం ఇదేనా?

(మొదటి తరువాయి)

కేటీఆర్ మాత్రం తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేయడంతో యావత్ మహిళా లోకం ఒక్కసారిగా భగ్గమన్నది. కేటీఆర్ వ్యాఖ్యలపై తాజాగా.. మంత్రి సీతక్క వీడియోను రిలీజ్ చేశారు. మాజీ మంత్రి వ్యాఖ్యలను సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. 'ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్‌లు, రికార్డింగ్ డాన్స్‌లు చేసుకోవచ్చని కేటీఆర్ అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడారు. మీ తండ్రి కేసీఆర్‌గారు మీకు నేర్పిన గౌరవం సంస్కారం ఇదేనా కేటీఆర్?. మీ ఆడపడుచులు అంతా బ్రేక్ డాన్స్‌లు చేస్తున్నారా?. ఆడవాళ్ళంటే మీకు గౌరవం లేదు. మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. భేషరతుగా కేటీఆర్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మీ బుర్రలో ఉన్న బురదకు నిదర్శనం. గత పది సంవత్సరాలు హైదరాబాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నాము. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం. శ్రమ జీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి?' అని కేటీఆర్‌పై సీతక్క ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇంటి వద్ద చేసుకునే చిన్నా చితక పనులు బస్సుల్లో చేసుకుంటే.. వారిని బ్రేక్ డ్యాన్స్‌లు వేసుకోమనడం దుర్మార్గం. మహిళలు బ్రేక్ డ్యాన్స్‌లు చేసుకోండి అనే మాటలు నీ నోటికి ఎలా వచ్చాయి కేటీఆర్..? కేటీఆర్ మాట్లాడిన మాటలు అత్యంత అసభ్యకరంగా ఉన్నాయి. మహిళలు పట్ల అసభ్యకర మాటలు మాట్లాడిన కేటీఆర్ తీరును ఖండిస్తున్నాను. తెలంగాణ మహిళలను బ్రేక్ డ్యాన్స్ చేసుకొండి అనే ధైర్యం ఎలా వచ్చింది కేటీఆర్..?. తెలంగాణ మహిళలకు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి.. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ కూడా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

# ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా భారత్

(మొదటి తరువాయి)

సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట లో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని, అభివృద్ధి బ్లూ ప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్.. రాష్ట్ర హిత్ సుప్రీం' సంకల్పంతో ముందుకెళ్తున్నామని, బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలుచేశామని చెప్పారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందని, భారత్‌లో చిరు ధాన్యాలు ప్రపంచంలో అందరికీ చేరాలని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందల కొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని, ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరో 10 కోట్ల మంది మహిళలు.. కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారన్నారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చా మని, దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మన కలలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షల కంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ ప్రమేయం అతితక్కువగా ఉండేలా పౌర సేవలు ఉంటాయని, ఎగుమతుల్లో పురోగతితో ప్రపంచ ప్రగతిలో భారత్ పాత్ర పెరిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు

# తెలంగాణకు స్వేచ్ఛ కల్పించాం

(మొదటి తరువాయి)

తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితి మొన్నటి వరకు ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి ఆ లోటును భర్తీ చేశామని, తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికామని వ్యాఖ్యానించారు. నేటి స్వేచ్ఛ, స్వాతంత్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలం అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను సీఎం తిలకించారు. అంతకుముందు పరేగడ్ గ్రౌండ్‌లో అమరులకు నివాళి అర్పించారు. మా సిద్దాంతం గాంధీ సిద్దాంతం. మా వాదం గాంధేయవాదం. తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టిఎస్ స్థానంలోటిజిని ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇది ప్రజల ఆకాంక్ష. మా ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉంది. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగింది. రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు, గత ఏడాది డిసెంబరు నాటికి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరింది. దీనిపై శ్వేతపత్రం కూడా విడుదల చేశాం. దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచేందుకు ఆర్థిక పునరుజ్జీవనం అవసరం అని భావించాం. ఆ దిశగా రాష్ట్ర అప్పులను రీస్టక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నాం. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాం. తక్కువ వడ్డీలతో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి... రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని భారం మోపే పనులు మేం చేయబోం అని స్పష్టం చేశారు. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామీలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా తొలి అడుగులు వేయించిన దార్శనికుడు పండిట్ నెహ్రూ, ఆయన ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను మనం ఈ రోజు ఆధునిక దేవాలయాలుగా పిలుచు కుంటున్నాం. ఈ దేశంలో కోట్లాది ఎకరాలు పంటలతో పచ్చతోరణాన్ని కట్టుకున్నాయంటే దానికి కారణం నెహ్రూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులే. నాగార్జున సాగర్, శ్రీశైలం, భాక్రానంగల్, శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ ప్రారంభిస్తే... ఆ తర్వాత వాటిని పూర్తి చేసి, కోట్లాది మంది రైతుల పొలాలకు సాగు జలాలు పారించిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకి దక్కుతుంది. అంతేకాదు, పారిశ్రామికంగా బిహెచ్ఇఎల్, ఇసిఐఎల్, ఐడిపిఎల్, మిథాని వంటి ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ఆ స్వర్ణయుగంలో నెలకొల్పబడినవే. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం చేపట్టి అన్నిరంగాల సమగ్రాభివృద్ధికి కృషిచేసిన ఘనత నాటి ప్రభుత్వాలది. బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే తెలిసిన బ్యాంకింగ్ వ్యవస్థను జాతీయాకరణతో గ్రామీణ ప్రజల చెంతకు చేర్చిన ఘనత, ప్రతి పౌరుడుకి బ్యాంకును అందుబాటులోకి తెచ్చిన గొప్పతనం ఆ నాటి దార్శనికుల వల్లనే జరిగింది.1947 వరకూ ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్న మనదేశం, ఈ నాడు ప్రపంచంలో ఆహారధాన్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాలలో ఒకటిగా ఎదగడానికి కారణం స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ ప్రవేశ పెట్టిన హరిత విప్లవమే. ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రజల సామాజిక, ఆర్థిక పునరుజ్జీవనానికి గీటురాయిగా మారింది. స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశం టెలికమ్యూనికేషన్స్ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. అంతరిక్ష, అణుశక్తి కార్యక్రమాల్లో స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించే అతికొద్ది దేశాల సరసన భారతదేశాన్ని ఆనాడే నిలుపగలిగారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే అహింసనే ఆయుధంగా మలిచి చేసిన మహా సంగ్రామం మన స్వాతంత్య పోరాటమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా రుణమాఫీ చేస్తున్నాం. రుణమాఫీ అసాధ్యమని కొందరు వక్రభాష్యం చెప్పారు. రూ.2 లక్షల వరకు అమలు చేసి చూపిస్తున్నాం. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ కావడం లేదు. అలాంటి వారిని గుర్తించి అందజేస్తాం. కలెక్టరేట్లలో కౌంటర్లు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికే అమలు చేశాం. ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తెచ్చాం. దీని పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణకు కట్టుబడి ఉన్నాం.

# రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతున్న ప్రభుత్వం

(మొదటి తరువాయి)

జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉండయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. 'ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్ళాం. మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసిఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్దాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు' అని కేటీఆర్ పేర్కొన్నారు. '2014లో కాంగ్రెస్ సర్కార్ మాకు రాష్ట్రాన్ని అప్పజెప్పిన నాటికి తెలంగాణ రూ.300 కోట్ల రెవెన్యూ మిగులు రాష్ట్రం. 2023లో మేము తిరిగి రాష్ట్రాన్ని అప్పగించే నాటికి రూ.5 వేల 900 కోట్ల రెవెన్యూ మిగులు ఉంది. అప్పులు చేస్తే రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఎలా ఉంటుంది. బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకోవడానికి మాకేం ఖర్మ. మాకు ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడ బిడ్డ ఇన్ని రోజులు జైలులో ఉంటుందా. ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ వీపు చింతపండు అవుతుంది. త్వరలోనే అన్ని నియోజక వర్గాల్లో శిక్షణ తరగతులు పెడతాం. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్ట్‌ను రేవంత్ తానే పూర్తి చేసినట్లు చెబుతున్నారు. ఈ స్టంట్లతో ప్రజలను మోసం చేయలేరు' అని కేటీఆర్ అన్నారు.

# స్వాతంత్ర్య ప్రతి ఫలాలు ప్రతిఒక్కరికి అందాలి

**-సిఐటియు కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్**



**తరంగాలు కుత్బుల్లాపూర్**

సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. ఈ సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత లోడింగ్ అన్ లోడింగ్ అమాలి యూనియన్ అడ్డ దగ్గర జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న హమాలీ అడ్డ దగ్గర ఐలా కమిషనర్ నజీర్, గాజులరామారం చౌరస్తా ఆటో స్టాండ్ దగ్గర జీడిమెట్ల ట్రాఫిక్ ఏఎస్ఐ కిష్టయ్య, సేంట్రింగ్ కార్మికుల అడ్డా షాపూర్ నగర్ మార్కెట్ ఆటో స్టాండ్, షాపూర్ నగర్ రైతు బజార్ ముందు సిఐటియు కార్యాలయం దగ్గర సిఐటియు మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు దాటి 78వ సంవత్సరంలోకి వచ్చిన దేశంలో ప్రజల మధ్య అసమానతలు రోజురోజుకు పెరుగుతున్నాయని, ఈ రోజు దేశంలో ఉన్నటువంటి ప్రజలందరికీ విద్య వైద్యం. ఉద్యోగం కల్పించాలనే లక్ష్యాన్ని మనల్ని పాలించినటువంటి రాజకీయ పార్టీలు మర్చిపోయాయని స్వార్థ ప్రయోజనాల కోసం దేశ సంపదను దోచుకొని అపర కుబేరులుగా మారారని పేదలు మాత్రం విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కరువై మరీ పేదలుగా మారుతున్నారని, దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఎలాంటి చట్టాలు అమలుకాకుండా అడ్డాలను నమ్ముకుని బతుకుతున్నారని, వాళ్ళకి ఎలాంటి సంక్షేమ పథకాలు గాని కార్మిక చట్టాలు గాని అమలు కావడం లేదని, వీళ్ళ జీవితాలు మరీ దుర్భరంగా మారుతున్నాయని, దేశంలో లౌకిక ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాలని, ఉగ్రవాదాన్ని మతోన్మాదాన్ని దేశం నుంచి పారద్రోలి దేశ స్వతంత్రాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కే బీరప్ప, ఈ దేవదానం, కే శీను, కరుణాకర్, భాష, ఖలీల్, జహీర్, సద్దాం, సిరాజ్, బాబురావు, రాజ్ కుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి

**-పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం నగరంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జాతీయ జెండాను ఆవిష్కరించి సిటీ ఆర్మడ్ రిజర్వ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకామాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగపర్చుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డిప్యూటీ సీయం అన్నారు.

## కరాటేలో ప్రతిభ చూపిన రామకృష్ణ, రఘురామ్ అభినంధించిన ప్రిన్సిఫల్ రెహమత్



**తరంగాలు గజ్వేల్**

స్వాత్రంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రగతి స్కూల్ లో వివిధ రకాల పోటీలో నిర్వహించారు. కరాటే పోటీలో గజ్వేల్ కు చెందిన రామకృష్ణ, రఘురామ్ లు కరాటేలో అద్భుతంగా రాణించారు. ఈ సందర్భంగా ప్రగతి స్కూల్ ప్రన్సిపాల్ రెహమత్ ఇద్దరు అన్నదమ్ములను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే సాధించనిది ఈ ప్రపంచంలో ఏది లేదన్నారు. ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ ఇరువురు భక్తిరత్న రామకోటి రామరాజు కుమారులు కావడం విశేషం అన్నారు.

## నిజాంపేట లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**తరంగాలు కుత్బుల్లాపూర్**

78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన నిజాంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల నగేష్ చారి, కార్పొరేటర్ మేకల వెంకటేష్. కో ఆప్షన్ సభ్యులు. తలారి వీరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేందర్ గుప్తా, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తలారి రాజు ముదిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## ఎమ్మెల్యేచేతుల మీదుగా ఉద్యమకారుల పోస్టర్ఆవిష్కరణ



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

తెలంగాణఉద్యమకారుల ఫోరం ఆత్మీయ ఘనసన్మాన కార్యక్రమంకు సంబంధించినపోస్టర్ ను గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వంసిద్ధంగా,ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి, క్రిస్టఫర్,సీనియర్ మాదాశంకర్,నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య కార్యదర్శి కొంకలక్ష్మీనారాయణ,గంధ మల్లమల్లమ్మ, ఐటిపాముల పుష్ప,శ్రీనివాసచారి,మంటి రమేష్ ఈతాప మల్లేశం,మంటి లింగయ్య,కదిలేని స్వామి,సురుపంగా. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టియుడబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిత్రా రవి లు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడుతూ... మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. నాటి నుండి ప్రజలందరూ సంపూర్ణమైన స్వేచ్ఛను కలిగి జీవిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి అసువులు బాసిన వారి త్యాగాలను, చరిత్రలను భవిష్యత్తు తరాలకు తెలియజేయవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా సమసమాజ స్థాపనకు జర్నలిస్టులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు టీఎస్ చక్రవర్తి, గోవింద్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు,కోశాధికారి బిక్కి గోపి,ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు,సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వి. సంతోష్, శ్రీధర్, సతీష్, వి. వెంకటకృష్ణ, పానకాలరావు, రమేష్, రామకృష్ణ,పులి శ్రీను, రోజా,భారతి,శ్రీదేవి,మందుల వెంకటేశ్వర్లు,అంతోటి శ్రీనివాస్, యాదగిరి, మురళి, నల్లమోతు శ్రీనివాస్, మోహన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, రవీందర్,వెంకటేశ్వర్లు,బి.అప్పారావు నగేష్, లింగయ్య, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ వలిగొండకార్యాలయములో మండల ప్రత్యేక అధికారి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పర్యేక్షకలు,ఏపీఓ,ఏ. పి.ఎం,కార్యాలయ సిబ్బంది,ఈజీఎస్ సిబ్బంది,ఈ పంచాయతీ సిబ్బంది, మండల స్థాయి నాయకులు,పత్రికా విలేకరులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జాతీయ జెండాల పంపిణీ

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్**





**తరంగాలు /సంగెం**

గీసుకొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ మొగిలిచర్లలో బిజెపి డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 15 వ డివిజన్ మొగిలిచెర్ల, పోతరాజు పల్లి, గొర్రె కుంట, రెడ్డిపాలెం లో జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ విచ్చేసి మాట్లాడుతూ భారతదేశము నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు అనే ఆలోచన,భావన భారతదేశంలోని ప్రజలందరికీ రావాలని అన్నారు. నా దేశము బాగుండాలి, నా దేశం నాకు ఏమిచ్చింది కాదు ముఖ్యం నా దేశానికి నేను ఏమి ఇచ్చాను, ఏమి చేశాను అనేది ముఖ్యమని అన్నారు. జాతీయభావంతో ప్రజలు, కార్యకర్తలు విధిగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాలు ఎగురవేయాలని అన్నారు. భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కొన్ని నెలల ముందు రైతుల ఉద్యమం ముసుకులో ఎవరు చేయించారో ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. మీరు ఏది చేసినా ప్రజలు అన్ని గ్రహిస్తున్నారని ప్రతిపక్షం పై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చ జిల్లా కార్యదర్శి ఆడేపు రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల ప్రభాకర్, డివిజన్ నాయకులు నరిసెట్టి చంద్రమౌళి, లెంకలపల్లి స్వామి, అవినాష్,రమేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ నమతా బాజీ రామకృష్ణ, భూత్ అధ్యక్షులు, చెట్టు కేంద్ర ఇన్చార్జులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాష్ నగర్ లో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తరంగాలు కూకట్ పల్లి**

కూకట్ పల్లి నియోజకవర్గం ప్రకాష్ నగర్ లో చేగూరి మహేందర్ ఆధ్వర్యంలో 78 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ కాంగ్రెస్ లీడర్ గొట్టిముకుల వెంకటేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ భారతదేశంలో దేశభక్తిని గుండెల్లో నింపుకొని జరుపుకునే పండుగ స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. తెల్లదొరల నుండి బానిస సంకెళ్ల నుంచి విముక్తి పొంది మనం స్వాతంత్ర్యం పొందిన గొప్ప రోజు ఈ రోజు అని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో వాసవి వెల్నెస్ క్లబ్ మెంబర్స్, ప్రకాష్ నగర్, బస్తీవాసులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరావు, మేకల సుదర్శన్, నరన్ ప్రభాకర్, శివ, సాయి, పుర్ర దుర్గారాజ్, శివరాజ్, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా
# 78 వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ రెడ్డి కాలనీ నందు గల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో 78వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యన్ని అమరవీరుల త్యాగాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని వారి సేవలను కొనియాడారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, ఉద్యమ నాయకులు అన్న బీమోజు నాగార్జున చారి, మాజీ జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఎండి. మోషీన్ అలీ, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, కరీం,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, కౌన్సిలర్లు రమావత్ కమిలి బీమ్ల నాయక్, తిరుమలగిరి స్వర్ణలత వజ్రం, బల్లెం దేవకమ్మ అయోధ్య, మాజీ కౌన్సిలర్ ఎండి. మాజీద్, పశ్యా శ్రీనివాస రెడ్డి, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, మాజీ జెడ్పీటీసీ కుర్రా సేవ్య నాయక్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి. షోయబ్, పట్టణ మహిళా అధ్యక్ష కార్యదర్శులు పెండ్యాల పద్మ, కోదాటి రమా, పట్టణ అధికార ప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ లు బారెడ్డి అశోక్ రెడ్డి, మలావత్ రవీందర్ నాయక్ నాయకులు కట్టా మల్లేష్ గౌడ్, జీడీఆర్ జానీ, పందిరి వేణు, ధీరావత్ రవి నాయక్, సక్రూ నాయక్, డైమండ్ చిన్నా, వాజీద్, మాజీ ఎంపీటీసీ కుర్ర కాంతి కృష్ణకాంత్, నల్లగంతుల నాగభూషణం, జక్క నాగేశ్వర రావు, బూర సైదులు, మౌజం అలీ, పునాటి లక్ష్మీనారాయణ, కోల రామస్వామి, నందకిశోర్, కనకయ్య, మన్నెం శ్రీనివాస రెడ్డి, కునాల గోపాల్ కృష్ణ, జానకి రెడ్డి, నేరెళ్ళ శివ, రవి నాయక్, రెడబోతు సంతోష్ రెడ్డి, చిన్నప్పు, గౌరు శ్రీనివాస్, ధనావత్ వెంకటేశ్వర్లు, ఎండి. ఇమ్రాన్, రమావత్ వినోద్, ఫయాజ్, గౌస్, సుధీర్ కుమార్, స్వర్ణలత, మస్తాన్, దోనేటి సైదులు, ఈశ్వర్ చారి, రమావత్ చంటి, ఖాజా, శ్రీను, హరిబాబు, రాము, యేసు, అశోక్, నాగులు, సాంబశివ రావు, రాజబోయిన గోపి, నాగరాజు, ఏడుకొండలు, ఎస్టీ, రాజకుమార్, పట్టాభి, గాయస్, అంజి తదితరులు ఉన్నారు..

## జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘంలో
## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా





**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట లోని ఆర్యవైశ్య సంఘం లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా మువ్వన్నెల జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలను స్మరిస్తూ వారికి నివాళులర్పించారు. వారి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బ నరేష్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని అశోక్ మెమోరియల్ చాణక్య హై స్కూల్ , కూకట్ పల్లి డివిజన్ దీనబంధు కాలనీలోని గ్లోబల్ మోడల్ హై స్కూల్ నిర్వాహకుల సహకారంతో జగద్గిరిగుట్ట సెంటర్లో భారీ జాతీయ పతాకంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇరు పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు దేశభక్తి పాటలతో చేపట్టిన పలు విన్యాసాలు (పిరమిడ్స్) ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకర్షించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు పార్శి ప్రకాష్ గుప్తా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తేరాల శ్రీనివాస్ గుప్తా , కోశాధికారి దొంతుల అన్నయ్య గుప్తా , వాసవి మాత ఆలయ చైర్మన్ ప్రవీణ్ కుమార్ , ఆర్యవైశ్య సంఘం యూత్ అధ్యక్షుడు పబ్బ నరేష్ కుమార్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ గుప్తా, కోశాధికారి రమాకాంత్ గుప్తా తో పాటుగా చాణక్య స్కూల్ కరస్పాండెంట్ అల్వాల వనజ అశోక్ , గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ పెండ్యాల నాగరాజు లతో పాటుగా సంఘం వివిధ విభాగాలు కమిటీ సభ్యులు , స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరించిన
## కార్మిక నాయకులు చింతల నాగరాజు



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లో 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా చింతల నాగరాజు కార్మికుల సమక్షంలో తన కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో శేషు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, రాము కార్మికులు పాల్గొన్నారు.

## గూడూరు సత్తిరెడ్డి
## ఆశయాలను కొనసాగిద్దాం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగి చిన్నతనంలో కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సిపిఎం పార్టీలో చేరి అనేక ప్రజా సమస్యలపై ఉద్యమించి చివరి వరకు ప్రజల కోసం పనిచేసి మరణించిన అమరజీవి గూడూరు సత్తిరెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేద్దామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం గూడూరు సత్తిరెడ్డి12 వ వర్ధంతిఏదుల్లగూడెం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గూడూరు సత్తిరెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగిన నిరంతరం పేదల, వ్యవసాయ కూలీల, కార్మికుల,రైతుల సమస్యల పరిష్కారం కోసం పని చేశారని సిపిఎం నాయకుడిగా పొద్దుటూరు ఏదుల్లగూడెం గ్రామాలకు ఎంపీటీసీగా పనిచేస్తూఏదుల్లగూడెం రైతుల నీటి సమస్యను తీర్చేందుకు లిఫ్ట్ ఇరిగేషన్ కావాలని పోరాడి విజయం సాధించాడన్నారు, 2008లో సిపిఎం పేదల ఇంటి స్థలాల సమస్యపై నిర్వహించిన ఐదు రోజుల ఆమరణ నిరాహార దీక్షలో పాల్గొన్నారని ఆయన జీవితాంతం ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహించారని చివరి శ్వాస విడిచే వరకు సిపిఎం పార్టీకి చెందిన నాయకులుగా నిబద్ధతతో నిస్వార్థంతో పనిచేశారని ఆయన స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం పోరాటాలు నిర్వహించుదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎంజెండావిష్కరణను సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలంరెడ్డి ఎగురవేయగా కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏలే కృష్ణ,పార్టీ శాఖ కార్యదర్శి,కె నర్సింహ, నాయకులు ఉండ్రాటి పాపయ్య,గుమ్మడి యాదిరెడ్డి,చేగురి నగేష్,బంధారపు దనుంజయ్య,కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు,వివిధ పార్టీల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కాలనీలో
## 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వాకిడి అనంతరెడ్డి ఆధ్వర్యంలో**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి అనంతరెడ్డిఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జండా ఆవిష్కరణ చేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో మాతృభూమి కోసం తనదాన,మాన,ప్రాణాలను త్యాగం చేసిన భారతమాత ముద్దుబిడ్డలకు. వందనం అభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొనతల అశోక్ రెడ్డి ప్రధాన కార్యదర్శి జెల్లా నరేందర్ కోశాధికారి పోషణ చారి మారోజు శ్రీనివాస్ ఎలిమినేటి సుధాకర్ రెడ్డి జూకంటి ముత్యాలు వేముల వెంకటేశం అంబోజి బిక్షపతి రేఖ వెంకటేశం సాయి బాల్రెడ్డి గోవర్ధన్ సుధాకర్ వెంకటేశం జంపయ్య ఎడ్ల నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభించిన
## డిప్యూటీ మేయర్, కార్పొరేటర్



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 7వ డివిజన్ లో 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీమంజు హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న శ్రీమంజు ఆసుపత్రి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,191 ఎన్టీఆర్ కాలనీ వాసులు,కార్పొరేషన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 10కిలోల పప్పు ధాన్యాలతో
## 10అడుగుల భారీ మువ్వన్నెల జెండా

**-వినూతనంగా దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**




**తరంగాలు గజ్వేల్**
78వ స్వాత్రంత్ర దినోత్సవ శుభ సందర్భంగా వినూతన ఆలోచనలతో 10కిలోల పప్పు ధాన్యాలతో 10అడుగుల రేపరేపలాడే భారీ మువ్వన్నెల జెండాను 2రోజులు శ్రమించి అత్య అద్భుతంగా చిత్రించి గురువారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారత దేశం అన్నారు. ఏ తల్లి నినుగన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పదన్నారు. అటువంటి భరతభూమి చిత్రాన్ని నా కళతో ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో చిత్రించి ఆ తల్లి ఋణం తీర్చుకునే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్ననన్నారు. కాషాయంకు ఎర్రపప్పు, తెలుపుకు బియ్యం, ఆకుపచ్చకు పెసరపప్పు వాడానని తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా
## పలు కాలానీలలో జెండా ఆవిష్కరణలు



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి లో ని 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఫస్ట్ ఈవెన్యూ స్కోలా కిడ్జ్ స్కూల్ లో జాతీయ పతాక ఆవిష్కరణ,గోదావరి హెూమ్స్ నియో స్కాలర్స్ ప్రీ స్కూల్ లో జాతీయ పతాక ఆవిష్కరణ, జీడిమెట్ల గ్రామం లో జాతీయ పతాక ఆవిష్కరణ,ఫస్ట్ ఎవెన్యూ కాలనీ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కాలనీ సభ్యులతో కలిసి కాలనీ లో మొక్కలు బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి, రాజు, మధు, అరవింద్, నాగదీప్ గౌడ్, నార్లకంటి దుర్గయ్య, సాయిలు,బన్వర్ లాల్ చౌదరి,వర్మ, శివ,శ్యామ్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ బిఆర్ఎస్ కార్యాలయంలో
# జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే



**తరంగాలు కుత్బుల్లాపూర్**

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన పంద్రాగస్టు జెండా పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని
# ప్రారంభించిన ఎస్సై ఎస్ కృష్ణయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం గురువారం రోజు మాతృదేవో భవ పితృదేవో భవ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ లో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని స్థానిక సబ్ఇన్స్పక్టర్ ఎస్ కృష్ణయ్య ప్రారంభించి, రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోక్షిత పుట్టినరోజు
# సందర్భంగా ప్లేట్లు, గ్లాసులు పంపిణీ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళలో 78వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పూర్వ విద్యార్థి కొంపల్లి నాగరాజు కూతురు కొంపల్లి మోక్షిత పుట్టిన రోజు సందర్భంగా 20,000/-ల విలువగల ప్లేట్లు,గ్లాసులు కూరెళ్ల జడ్పీహేచ్ఎస్,ప్రాథమిక పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమములో కూరేళ్ల జడ్పీహేచ్ఎస్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు,కూరెళ్ళ గ్రామ పెద్దలు, ప్రముఖులు, పూర్వ విద్యార్దులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మి నర్సింహా స్వామి
# సేవలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**తరంగాలు కుత్బుల్లాపూర్**

యాదగిరి గుట్ట శ్రీలక్ష్మినరసింహ్మ స్వామి వారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నియోజకవర్గం నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరిస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు , మేడ్చెల్ జిల్లా మాజీ గ్రంధాలయం శాఖ చైర్మన్ నాగరాజు యాదవ్, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలె శ్రీకాంత్, రుద్ర అశోక్ , పుప్పాల భాస్కర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ
# జెండాను ఆవిష్కరించిన కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వవార్డు ఇందిరానగర్ లో అరుంధతి యూత్ అసోసియేషన్ మరియు బోయవాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ జాతీయ జెండాను ఆవిష్కరించి పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాట ఫలితమే మన భారత దేశ స్వాతంత్రమని అలాంటి మహానుభావులను భారతదేశ పౌరులు ఎప్పటికీ మరువకూడదు. వాళ్ల సేవలను అందరం కొని ఆడాలని వాళ్ళ ప్రాణ త్యాగ ఫలితమే ఈరోజు 78వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశంలో కుల మాత విభేదాలు లేకుండా అందరం కలిసికట్టుగా ఉంటూ భారతదేశం ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని గర్వ కారణమని అన్నారు. అలాగే మన వార్డు గత నాలుగు సంవత్సరాల నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవడం జరిగింది. వార్డులో కమ్యూనిటీ హాల్ భవనం మరియు పాఠశాలలో మోడల్ టాయిలెట్స్ వంటగది వాష్





బేషన్స్ యువకుల కోసం ఓపెన్ జిమ్ మహిళల కోసం మహిళా భవనం అనేక సంక్షేమ పథకాలు 23వ వార్డు ప్రజల సహకారంతో అనేక విధాలుగా వార్డును అభివృద్ధి పరచామని రానున్న రోజుల్లో కూడా వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు నాయకులు బుగ్గ మైసయ్య బండారు రవివర్ధన్ బుషపాక పోచయ్య యాదగిరి కొల్లూరి రాజు గోపే బాబు బర్రె ప్రభాకర్ రవి మల్లేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ ఉజ్వల మేడం రమేష్ స్వామి నరేష్ నవీన్ మహేష్ కిరణ్ జానీ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పదవ తరగతి లొ ప్రతిభ
# కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం

**-ఉన్నత చదువులకు నా సహకారం ఎప్పుడూ ఉంటుంది**

**డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పరిధిలోని అనంతారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా అందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతిలో మొదటి ర్యాంకు ఎవరు సాధిస్తారో వారికి నగదు పురస్కారంతో పాటు భవిష్యత్తులో వారి ఉన్నత చదువుల కొరకు నా సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపిన విషయం విదితమే.మాట ఇచ్చిన ప్రకారం ఈరోజు పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో
# పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

78 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భం గా మున్సిపల్ జనరల్ ఫండ్స్ తో నిర్మించిన 100 ఫీట్ జాతీయ పతాక ఆవిష్కరణ ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి ,స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , గడ్డం వివేక్ ,స్థానిక మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో డిసిసి ఆధ్యక్షులు శంకరనాయక్ ,స్కైలాబ్ నాయక్, స్థానిక కౌన్సిలర్ దుర్గ సత్యం, ఉదయ్ భాస్కర్, యం.డి ఖాదర్, మలగం రమేష్, బంటు రమేష్,సైదిరెడ్డి, అశోక్, టి ఎన్ బి ఫౌండేషన్ సభ్యులు వినయ్ కోలా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యన్ కే యస్ (నల్ల కృష్ణ స్వామి )నెట్ వర్క్ ఆఫ్ నాలెడ్జ్
# సీకర్స్ ఫౌండేషన్ కు రవీంద్ర నాథ్ ఠాగూర్ సేవా పురస్కారం






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యన్ కే యస్ (నల్ల కృష్ణ స్వామి) నెట్ వర్క్ ఆఫ్ నాలేడ్జ్ సీకర్స్ ఫౌండేషన్ కు రవీంద్ర నాథ్ సేవ పురస్కారం దక్కింది.యన్ కే యస్ ఫౌండేషన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్ల పంపిణీ, క్రీడలలో ప్రతిభ కనభర్చిన విద్యార్థిని,విద్యార్థులకు బహుమతుల ప్రధానం మరియు యన్ కే యస్ ఫౌండేషన్ వివిధ స్వచ్ఛంద సంస్థలతో కలసి భాగస్వామ్యంగా విద్య హక్కు చట్టాలపై అవగాహణ, రైతుల సమస్యలపై రైతు చట్టాలపై అవగాహనా, యువజన హక్కుల పై అవగాహనా, మహిళా హక్కుల పై అవగాహన కార్యక్రమాలు, సేవాకార్యక్రమాలు చేపడుతున్నందుకు గాను జీసియస్ వల్లూరి ఫౌండేషన్,శ్రీ ప్రగతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని హెూటల్ సుప్రభాత్ లో నిర్వహించిన కార్యక్రమం జబర్దస్త్ నటుడు అప్పారావ్, సీని నటుడు పృథ్వి రాజ్, హీరోయిన్ వాన్య ఆగర్వాల్, పోలీస్ అధికారి సీతయ్యల చేతుల మీదుగా యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామికి అవార్డు అందజేసీ సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నల్ల చంద్ర స్వామి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుడు, విద్యావేత్త,మాజీ యస్ యం సీ చైర్మన్ మా సోదరుడు కీ,, శే నల్ల కృష్ణ స్వామి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ ద్వారా సమాజానికి ఉపయోగ పడే మరిన్ని విస్తృత కార్యక్రమాలు చెపడుతామని అన్నారు

## ఇరువురినీ అశీర్వధించిన
# మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గురువారం రోజు తుర్కపల్లి మండలం బీఆర్ఎస్వీ నాయకుడు రాజేష్ నాయక్ పుట్టిన రోజు కార్యాక్రమంలో మరియు బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ప్రభాకర్ రెడ్డి కూతురు వివాహ మహెూత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.వీరితో పాటుగా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
జనగామ జిల్లా కేంద్రంలో ధర్మకంచ మినీ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి జనగామ జిల్లా అధికార యంత్రాంగం ఘనస్వాగతం పలికారు. జనగామ జిల్లా పోలీస్ యంత్రాంగం గౌరవ వందనం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమర్పించగా ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బీర్ల ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మూడు రంగులతో కూడిన బెలూన్స్ ను గాలిలోకి వదిలేశారు. పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన వాహనంలో జనగామ జిల్లా అధికారులకు అనాధికారులకు ప్రజలకు ప్రజాప్రతినిధులకు అభివాదం తెలిపారు. ఆ తర్వాత జనగామ జిల్లా అభివృద్ధికి సంబంధించిన సందేశాన్ని బీర్ల ఐలయ్య అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేట్ పాఠశాలలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను బీర్ల ఐలయ్య





వీక్షించారు. అనంతరం జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన ఉత్తమ ఉద్యోగులకు, అవార్డులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష సందర్శించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతూ తెలంగాణ లోని అన్నీ వర్గాల అబివృదే లక్ష్యంగా వడివడిగా అడుగులు వేస్తుందన్నారు. ఇందులో భాగంగా మన జనగామ జిల్లాను అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయుటతో పాటు అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు సామాజిక, ఆర్థికాభివృద్ధితో పాటు మెరుగైన విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యోగం, ఉపాధి అవకాశాలు సమకూర్చడం, సమగ్ర మానవాభివృద్ధికి కొలమానమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన సోలిపురం నర్సింహా రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలసందర్భంగా పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించడం జరిగింది. క్రీడాకారులకు బహుమతులు అందజేసిన సోలిపురం నర్సింహా నర్సింహా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలి ఉన్నత శిఖరాలకు ఎదగాలి ఈ పాఠశాలకు ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా నేను అన్ని విధాలుగా ముందు ఉంటా పాఠశాలను అభివృద్ధి చేసే దిశలో ముందు వరుసలో ఉంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి మాజీ ఎంపిటిసి మల్లారెడ్డి డీలర్ వెంకన్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండా ఎగురవేసిన మాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాల్ కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పాల్గొన్న తాజామాజీ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్టలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.

## మోత్కూర్ పట్టణ బిజెపి కార్యాలయం వద్ద జెండా ఎగురవేసిన బిజెపి అధ్యక్షుడు పోచం సోమయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆఫీసులో 78వ సంవత్సర స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని మున్సిపల్ అధ్యక్షులు పోచం సోమయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొనతం నాగార్జున్ రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, ఏనుగు జితేందర్ రెడ్డి , పట్టణ నాయకులు చేకూరు మల్లేష్, ముత్తినేని తిరుమలేష్, కందుకూరి ప్రకాష్, జక్క మోహన్ రెడ్డి ,మామిడాల యాకేష్ , జినుకల దశరథ, ఎడ్లరాం, తీగల శ్రీధర్ గౌడ్, నల్ల మాసిరెడ్డి, అన్నపు సత్యనారాయణ, పోల్కం శివ, నిలిగొండ మచ్చ గిరి , గొడుగు చంద్రమౌళి వంగల శ్రీను కొనతం వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్





**తరంగాలు/ పాలేరు ఆర్సీ:-**
కోదాడలోని నల్లూరి వారి వివాహ శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్

## జెండా ఎగురవేసిన బిజెపి మండల అధ్యక్షుడు జి కాశీనాథ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్. బిజెపి జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగాలతోనే మనం స్వేచ్ఛగాజీవిస్తున్నాం

-జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పల్లెర్ల గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నరేష్ మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి మాజీ వార్డు మెంబర్లు నర్సింహా రెడ్డి వెంకన్న రాజు శ్రీహరి వెంకన్న అండాలు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ రెడ్డి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం యాదవ సంఘం అధ్యక్షులు వెంకన్న ఉపాధ్యక్షులు ఐలయ్య గౌడ సంఘం అధ్యక్షులు ఆనంద్ ఉపాధ్యక్షులు నర్సింహా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకటేశం పద్మశాలి సంఘం వద్ద,అంగన్వాడీ కేంద్రంలో జాతీయ జెండా ఘనంగా ఆవిష్కరించారు. వివిధ పార్టీ నాయకులు గ్రామ యువత కుల సంఘాల నాయకులు మహిళా సంఘం నాయకురాలులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన కాదూరి మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన కాదూరి మల్లేష్ చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య మరియు మైలార్ గూడెం మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆలేరు మండల కేంద్రంలోని ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ద

## నియోజకవర్గం లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో కేయం ప్రతాప్ గౌడ్



**తరంగాలు కుత్బుల్లాపూర్**
78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలలో, బస్తీలలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ గౌడ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ బస్తీల, కాలనీల సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ఆయా కార్యాలయాల నందు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, పోలీసు స్టేషన్ లో ఎస్సై కృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆయుర్వేద వైద్య కేంద్రంలో వైద్యఅధికారులు వంశీకృష్ణ, జయశ్రీ, జడ్పీహేచ్ఛ్ లో జీహెచ్ఛ్ఎం మహాదేవ రెడ్డి,మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండల ప్రత్యేక అధికారి రాజారామ్ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు నాయక్, మండల పరిషత్ అధికారినీ జె పద్మావతి, సూపరింటెండెంట్ వెల్మినేటి లోకేశ్వర్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది,ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్,ఇందిరాక్రాంతి పథకం ఏపిఎం పక్కీరయ్య,ఉపాధి హామీ ఈసీ ఎస్ శ్రీనివాస్, ఐకేపీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది,ఈ పంచాయతీ సిబ్బంది, మండల స్థాయి నాయకులు,పత్రికా విలేకరులు, తదితరులు పాల్గొనడం జరిగినది.తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామ ప్రత్యేక అధికారి ఐబీ డిఈ సునీల్ ప్రసాద్ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకలో పంచాయతీ కార్యదర్శి శిరీష, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, వివోఏ ఎన్ సరిత, ఉపాధి హామీ ఎఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

## అడ్డగూడూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో గురువారం రోజున 78 వ భారత జాతీయ పతాకాన్ని బిఆర్ఎస్ పార్టీ అడ్డగూడూర్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు,మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నాగులపెల్లి దేవగిరి,గజ్జెల్లి రవి, నాయకులు కుకునూరు వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,బిఆర్ఎస్వీ తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, మాజీ వార్డు మెంబర్ లు బైరెడ్డి నర్సిరెడ్డి,దాసరి బాలరాజు,సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ వై అధ్యక్షుడు గూడెపు నరేష్, బిఆర్ఎస్ మండల నాయకులు తాళ్ళపల్లి క్రిష్ణ,బాలెంల అయోధ్య, పోలేపాక అబ్బులు, తలపాక మహేష్,దబ్బేటి నర్సయ్య, పయ్యావుల మత్స్యగిరి,బాలెంల నరేందర్,బాలెంల సోమయ్య, బాలెంల రామక్రిష్ణ,బాలెంల పరుశరాములు,బాలెంల బాబు, బాబురావు,కుతాటి గణేష్,బోడ చింటు, బాబురావు, గణేష్ , నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భక్తురాలు పొగుట్టుకున్న చెవి కమ్మను అప్పగించిన సురక్ష సిబ్బంది వినయ్ గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట శ్రీ యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి నీ దర్శించుకునేందుకు పటన్ చెరువు కు చెందిన జూహి కుమారి అనే మహిళ ఆలయంలో తన చెవి కమ్మాను పోగొట్టుకోగా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న సురక్ష సిబ్బంది సుదగాని వినయ్ గౌడ్ కి దొరుకగా ఎస్ పి ఎఫ్ సిబ్బంది చంద్ర తో కలసి భక్తురాలు జూహి కుమారి కి అప్పగించారు. నిజాయితీ చాటుకున్న వినయ్ గౌడ్ ను ఆలయ అధికారులు, భక్తురాలు కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.

## మల్లెలమడుగు గ్రామపంచాయతీలో

# పడకేసిన పారిశుధ్య పనులు

**-గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోగాల బారిన పడుతున్న ప్రజలు.**
**-గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణ లేదని ప్రజల ఆరోపణ.**

**పినపాక /తరంగాలు**
అశ్వాపురం మండలంలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీలో అధికారులు, సిబ్బంది, నిర్లక్ష్యం కారణంగా పారిశుధ్య పనులు పడకేశాయి. అసలే వర్షాకాలం కావడంతో ఎక్కడ మురుగునీరు అక్కడ నిలిచి దోమలు ఆవాసాలుగా తయారయ్యాయి. రోడ్డు మీద చెత్త చదరం ఎక్కడికి ఎక్కడ పేరుకుపోయింది. గ్రామ పంచాయతీ సిబ్బంది వాటిని తొలగించేందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మల్లెమడుగు గ్రామ ప్రజలు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ పంచాయతీని పర్యవేక్షణ చేయడం లేదని గ్రామపంచాయతీ సెక్రెటరీ చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్టర్ తో ఎత్తించి డంపింగ్ యార్డ్ కు తరలించాల్సి ఉన్న చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయని ప్రజలు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోయి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో , దోమలు విపరీతంగా తయారై డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడి ప్రజలు ఆసుపత్రుల పాలై జేబులు గుల్ల చేసుకుంటున్నారు.



పంచాయతీలో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు విలేజ్ క్యాంపులు ఏర్పాటు చేసి విష జ్వరాల బారిన పడకుండా అవసరమైన టెస్టులు చేసి వారికి అవసరమైన వైద్యాన్ని సూచించాల్సి ఉన్న వైద్య సిబ్బంది కూడా ఎక్కడ కానరావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మరీ ముఖ్యంగా మల్లెలమడుగు ఎస్సీ మాల కాలనీలో చెత్త ట్రాక్టర్ ప్రతిరోజు రావాల్సి ఉన్న కనీసం రెండు మూడు రోజులకు ఒకసారి కూడా గ్రామంలో చెత్త చెదారం శుభ్రం చేయకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడ నిలిచిపోయి ప్రజలు నానా రోగాల బారిన పడుతున్న పట్టించుకునే నాథుడే లేదని ప్రజలు గగ్గోల పెడుతున్నారు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మల్లెల మడుగు గ్రామపంచాయతీ పై సరియైన పర్యవేక్షణ లేకపోవడంతోనే పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఇకనైనా పంచాయతీ స్పెషలాఫీసర్ చర్యలు తీసుకుని గ్రామపంచాయతీలోని చెత్తాచెదారం పారిశుధ్య వైద్య, పనులు ముమురంగా చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా మల్లెల మడుగు గ్రామపంచాయతీలోని ఎస్సీ మాల కాలనీలో కోతుల బెడద చాలా ఎక్కువగా ఉందని, కోతల కారణంగా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వాటిని తరిమేందుకు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనాలని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కు సెక్రటరీ దృష్టికి తీసుకు వెళ్లిన ఎటువంటి చర్యలకు పూనుకోకపోవడంతో గ్రామ ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంటిలోని చిన్న పిల్లలు స్కూలుకు వెళ్లే దారిలో ఇంటిలోనే ఆడవారి పై దాడి చేస్తూ విపరీతంగా గాయపరుస్తున్నాయని వాటిని నివారించేందుకు గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సెక్రెటరీ ఇకనైనా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా చర్యలకు పూనుకోవాలని లేనిపక్షంలో, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి జిల్లా కలెక్టర్ దృష్టికి, తీసుకువెళ్లి గ్రామ ప్రజలు మూకుమ్మడిగా ఏక తీర్మానం చేసి సంతకాల సేకరణ చేపట్టి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందించి పరిష్కరించాలని కోరుతామని హెచ్చరించారు.

# భావ స్వేచ్ఛ లేని స్వతంత్ర దినోత్సవం

**-కాలగర్భంలో కలిసిన స్వేచ్ఛ హక్కులు...స్వతంత్ర దినోత్సవం రోజు అక్రమ అరెస్టులు**
**-ఆంధ్ర పాలకులా తెలంగాణ పాలకులాహక్కులు అడిగితే అక్రమ నిర్బంధాలు**

**పినపాక /తరంగాలు**
మా భూములకే కొట్లాడే హక్కు మాకు లేదా బిఆర్ఎస్ ప్రభుత్వంలో భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లా మహబూబాబాద్ జిల్లా లలో బీడు భూములకు నీళ్లు అందించడానికి కెసిఆర్ ఆశీస్సులతో తలపెట్టినటువంటి సీతారామ ప్రాజెక్టు ఓపెనింగ్ కార్యక్రమం సందర్భంగా ఎక్కడో ఉన్నటువంటి ఖమ్మం జిల్లాకు మరియు డిపిఆర్ లో లేనటువంటి నల్లగొండ జిల్లాకు నీళ్లు తరలించుకుపోవటానికి రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా చేస్తున్న ఓపెనింగ్. భూములు ఇచ్చి నష్టపోయిన రైతులకు ఏదైతే ఆ రోజు ఇచ్చిన హామీ ప్రకారం స్థానికంగా ఉన్నటువంటి భూములకు లింకు కెనాల్ ద్వారా చెరువులకు నీళ్లు ఇచ్చిన తర్వాతనే ఇక్కడి నుంచి నీళ్లు వేరే జిల్లాలకు తరలించకపోవాలని డిమాండ్ చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను పెట్టి అక్రమ అరెస్టులు చేయటం అనేది కరెక్ట్ కాదు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇక్కడ నీళ్లు ఇచ్చిన తర్వాతనే ఇక్కడి నుంచి నీళ్లు వేరే జిల్లాలకు



పోతాయి అని లేకపోతే వేలాది మంది రైతులతో సీతారామ పంప్ హౌస్ ఏదైతే బిజీ కొత్తూరులో ఉన్నదో దాన్ని ప్రారంభించడానికి ఒప్పుకోమని అవసరమైతే నిరాహార దీక్షల కైనా ప్రాణత్యాగానికైనా సిద్ధమని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన ఎల్లప్పుడూ పోరాటానికి సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన రోజు ప్రతి పౌరుడికి స్వేచ్ఛ స్వతంత్ర లభించిన రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు చేయటం వారి అవివేకం అన్నారు. మీరు పోలీస్ లను అడ్డం పెట్టి అక్రమ అరెస్ట్ లు చేసి నీళ్లు తరలించిన రేపేనా ఎక్కడ భూములకు నీళ్లు ఇవ్వకుండా తరలిస్తే అడ్డుకుంటాం అని హెచ్చరించారు. స్థానికంగా ఉన్న రాజకీయ నాయకులు ,అఖిలపక్ష నాయకులు ప్రజా సంఘాలు,మన ప్రాంతం అన్యాయం అవుతుంటే మన రైతులు ఇబ్బంది పడుతుంటే రాజకీయాలు వద్దని అందరు కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్రి మల్లారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జలే రామకృష్ణ,ఈధర సత్యనారాయణ, కొల్లు మల్లారెడ్డి,కందుల కృష్ణార్జునరావు, సూది రెడ్డి గోపిరెడ్డి,నక్కన బోయేనా పాపారావు, చిలక వెంకట రామయ్య,మొగిళ్ల వీరారెడ్డి, మేడవరపు సుదీర్,చుంచు రామ్మూర్తి,భూక్యా చందు లాల్,మండల మహిళా అధ్యక్షురాలు తోకల లత, మండల యువజన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ,పాయం భద్రయ్య, శివారపు డాక్టర్ బాబు,మంద్రు సురేష్, ఈసంపల్లి సురేష్,మండల సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ గజ్జి లోహిత్ యాదవ్,నరేష్,బేతం శ్రీరామ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# హరి హర పాఠశాలలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హరి హర పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు విద్యార్థులు జాతీయ నాయకుల వేషదారనలతో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలన నుండి మన దేశం విముక్తి పొంది 78 ఏళ్లు నేటితో పూర్తవుతోంది.ఈ సందర్భంగా మన స్వేచ్ఛ మన హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం ఓసారి స్మరించుకోవాలి.వారి త్యాగాలను తలుచుకున్నప్పుడల్లా మన హృదయాలు గర్వంతో,కృతజ్ఞతతో నిండిపోవాలి. బ్రిటీష్ వాళ్ళు మన దేశాన్ని రెండు వందల ఏళ్ళు పాలించారు.వారి వాణిజ్యం కోసం భారతదేశానికి వచ్చారు. కానీ వాణిజ్యానికి బదులుగా మన దేశం మొత్తాన్ని దోచుకున్నారు.సంపదను,ప్రజలను దోపిడీ



చేశారు.మన పూర్వీకులు శతాబ్దాల పాటు పోరాడి ఎంతోమంది ప్రాణాలను అర్పించి ఈ స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారు. 1947 ఆగస్టు 15న మన భారతదేశంలో స్వతంత్ర దేశంగా మారింది.స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న ప్రతిసారీ గొప్ప ప్రజాస్వామ్య దేశంలో మనం పుట్టినందుకు గర్వంగా తలెత్తుకోవాలి.మనందరం కులం,మతం,భాష, ప్రాంతాలవారీగా కాకుండా భారత పౌరులుగా గుర్తింపును పొందాలి. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు,సమాన హక్కులు ఉంటాయి.మన దేశం అన్ని రంగాలలో గొప్ప ప్రగతిని సాధించాలని కోరుకుందాం.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన దేశం కీలకంగా మారాలని అభిలషిద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ కొత్తపల్లి రమేష్ బాబు,ఇంచార్జ్ ప్రకాష్, అకౌంటెంట్ సుమలత,సోనియా, సుమతి,అపర్ణ,లావణ్య,శంకరమ్మ, రాజు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**-ఎందరో త్యాగాల పోరాటాల ,ఫలితమే నేడు స్వతంత్ర దినోత్సవ వేడుకలు.**
**-బి అయోధ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**




**పినపాక /తరంగాలు**
ఎందరో త్యాగాలు, పోరాట ఫలితమే స్వాతంత్రం సిద్ధించిందని, స్వాతంత్ర ఫలాలు రేపటి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేలా యువతకు దేశభక్తి పెంపొందించేలా చూడాలని, దేశం కోసం జరిగిన పోరాటం త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియ చెప్పాలని, అందరూ కలిసిమెలిసి సోదరుభావంతో ముందుకు నడవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య పిలుపునిచ్చారు. గురువారం నాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మణుగూరు సురక్ష బస్టాండ్ ఆటో యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో జాతీయ జెండాను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య ఎగరవేశారు. బొగ్గు ముఠా, గుమస్తాల సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఆనాడు దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలు సైతం త్యాగాలు చేశారని ,ఎందరో ఉద్యమాలు పోరాటాలు చేశారని, అనేకమంది తమ జీవితాలను జైల్లో తెలిపారని, కవులు కళాకారులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు దేశ స్వాతంత్రం కోసం నడుము కట్టి ఉద్యమాలు చేసి దేశ స్వాతంత్రం సిద్ధించేంతవరకు ఐకమత్యంగా పోరాడారన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా అందరికీ ఆ ఫలాలు సమృద్ధిగా అందాలంటే రాజ్యాంగ0లోని చట్టాలను అన్ని వర్గాల ప్రజలకు అందరికీ సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. విద్యా ,వైద్యం ,ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉన్నవాడు లేని వాటిని లేకుండా అందరినీ సమాన దృష్టితో చూడాలని వారు డిమాండ్ చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం జాతీయ పండగ గా సుఖ సంతోషాలతో ప్రజలందరూ జరుపుకోవాలని భవిష్యత్ తరాలకు తెలియజెప్పాలని వారన్నారు. కష్టపడి పని చేసుకునే వారిని చులకనగా చూడవద్దని కార్మికుల కు తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి, సిపిఐ మణుగూరు మండల పట్టణ కార్యదర్శిలు జంగం మోహన్ రావు, దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు సోందే కుటుంబరావు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ,ఏఐటియుసి మండల అధ్యక్షులు రాయల భిక్షం ,కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, కార్యవర్గ సభ్యులు ఆధర్ల రాములు ,కన్నెబోయినప్రసాద్, ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వంక రాములు రేగళ్ల వెంకన్న,బొగ్గు ముఠా సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాకుళం వీరమల్లు జక్కుల రాజబాబు, లింగస్వామి, గుమస్తాల సంఘం అధ్యక్ష కార్యదర్శులు భీమరాజు కృష్ణ, తోట రమేష్ రఘువరన్, డ్రైవర్ సంఘం సంతోష్,, ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు బత్తిని శ్రీను, నరసింహారావు ,రాఘవరెడ్డి మిడిదొడ్ల నాగేశ్వరరావు , ఆటో యూనియన్ నాయకులు బొగ్గు ముఠా యూనియన్ నాయకులు గుమస్తా సంఘం యూనియన్ నాయకులు తదితరులు హాజరయ్యారు

## ఉత్తమ ఏఓగా ప్రశంసా పత్రం అందుకున్న సుదగాని శ్రీనివాస్ గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం చందేపల్లి గ్రామానికి చెందిన సుదగాని శ్రీనివాస్ గౌడ్ మునుగోడు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ( ఏఓ ) గా విధులు నిర్వహిస్తున్నారు. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లాలో సుదగాని శ్రీనివాస్ గౌడ్ ఉత్తమ అగ్రికల్చర్ ఆఫీసర్ అవార్డు అందుకున్నారు. పలువురు ప్రముఖులు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, డిఏఓ శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశాంసా పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ ప్రశాంసా పత్రం అవార్డు అందుకున్న శ్రీనివాస్ గౌడ్ ని చందేపల్లి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మునుగోడు మండల ప్రజలు, పలువురు అభినందించారు.

## ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో డాక్టర్ గుంటి పిచ్చయ్య



**తరంగాలు హుజూర్నగర్ ప్రతినిధి**
ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సాధించిన ప్రముఖ రంగస్థలం సినీ నటులు డాక్టర్ గుంటి పిచ్చయ్య ను అభినందించిన టి.జి.ఎస్పీడీసీఎల్ ఏఈ నరసింహ నాయక్ మరియు సబ్ ఇంజనీర్ భూక్య వెంకటేశ్వర్లు పాలకీడు విద్యుత్ సిబ్బంది డాక్టర్ గుంటి పిచ్చయ్య పౌరాణిక సాంఘిక జానపద చారిత్రాత్మక నాటకాలు నాటికలు ఏకపాత్రాభినయాలు నృత్య ప్రదర్శనలలో ప్రగతి సాధించి జాతీయ కళావేదికలో ఇటీవల ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందుకున్న సందర్భంగా ఏఈ నరసింహ నాయక్ సబ్ ఇంజనీర్ భూక్య వెంకటేశ్వర్లు మరియు పాలకీడు విద్యుత్ సిబ్బంది డాక్టర్ గుంటి పిచ్చయ్య నంది హనుమాన్ గరుడ హంస పలు ప్రదర్శనలో పాల్గొని బహుమతులు సంపాదించిన సందర్భంగాడాక్టర్ గుంటి పిచ్చయ్య ను షీల్డ్ శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ రంగంలో కళా రంగంలో ఇంకా ఎన్నో అవార్డులు రివార్డులు తీసుకోవాలని ఆకాంక్షించారు

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుక గోల్కొండ కోటలో సతీష్ మహిళ డప్పు బృందం దరువుల మోత



**తరంగాలు హుజూర్నగర్ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించిన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ డప్పు కళా బృందం మహిళా డప్పు కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చారు . తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,, మామిడి హరికృష్ణ గారి సహకారంతో. అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ గారి సౌజన్యంతో గోల్కొండ కోటలో డప్పులా దరువు ప్రదర్శన చేయటం సంతోషకారం అని అన్నారు. నారీశక్తిలో భాగంగా మహిళలే డప్పులు కొట్టడం పల్లెటూరు నుండి రాష్ట్ర రాజధాని గోల్కొండ కోట హైదరాబాద్లో డప్పు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గోల్కొండ కోటలో పాల్గొన్నా సతీష్ మహిళా డప్పు కళాకారులందరు హుజుర్నగర్ నియోజకవర్గం చెందిన కళాకారులూ పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూవజన సంఘం ఆధ్వర్యంలో పేరుపల్లి లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**-జండా ఆవిష్కరించిన అంబేద్కర్ యూవజన గ్రామ అధ్యక్షులు దామళ్ళ వెంకన్న**



**తరంగాలు /కారేపల్లి**
సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో అంబేద్కర్ యూవజన సంఘం సెక్రటరీ నెహ్రు నాయక్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా సంఘం గ్రామ అధ్యక్షులు దామళ్ళ వెంకన్న పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి విద్యార్థుల గ్రామ ప్రజలకు కు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని క్రమశిక్షణ తో మెలిగి ఉన్నత గా ఉండాలని వారు కోరినారు, అనంతరం పిల్లలకు బిస్కట్స్ ,చాకలేట్స్, పంచినరు బానోత్ నెహ్రూ, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దామల్ల వెంకన్న, ప్రసాద్, అల్లం లింగరాజు, రాయల శ్రీనివాస్, కేలోత్ రత్న నాయక్, బైరమళ్ళ మోహన్రావు,హై స్కూల్ హెచ్ఎం కృష్ణ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్యామ్లాల్, అత్తర్, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

**-సీతారామ పై బీఆర్ఎస్ వి పచ్చి అబద్దాలు**
**-ముగ్గురు మంత్రుల నేతృత్వంలో విస్తృత అభివృద్ధి**
**-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కూసుమంచిలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జాతీయ జెండావిష్కరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీలను ఆచరణలో పెట్టామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి వైరాలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రుణమాఫీని అసలు పట్టించుకోనే లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడు నెలల కాలంలోనే ఎంతో చేసిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యమని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ 80 శాతం వారే పూర్తి చేసినట్లుగా చెబుతున్నారని, అవన్నీ పచ్చి అబద్దాలని ఎంపీ రఘురా0 రెడ్డి విమర్శించారు. రూ.19వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ పాలనలో చేపడితే వారు ఖర్చుపెట్టింది కేవలం రూ.7వేల కోట్లేనని, ఆ తర్వాత నిధులను కేటాయించి పనులు పూర్తిచేయిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉంటుందో, కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కాంగ్రెస్ పై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారని, బీఆర్ఎస్ కాస్త ఓపిక పట్టి తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలని సూచించారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రివర్యులు ఉభయ జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ రఘురా0 రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, శ్రీనివాస్ నాయక్, కొప్పుల అశోక్, నాయకులు శ్రీనివాసరెడ్డి, హఫీజుద్దీన్, కొడాలి గోవిందరావు, జొన్నలగడ్డ రవి, కొప్పుల చంద్రశేఖర్, బజ్జూరి వెంకటరెడ్డి, వెన్నపూసల సీతారాములు, భీష్మా చారి, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బారి వీరభద్రం, పెంద్ర అంజయ్య, వినోద, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర ఫలాలు పేదలకు అందాలి

**-పెరుగుతున్న మతోన్మాదం దేశానికి ప్రమాదం**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**
**-పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
28 ఏళ్ల స్వతంత్ర భారతంలో అట్టడుగు వర్గాలకు స్వతంత్ర ఫలాలు అందలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగాలని దురదృష్టవశాత్తు అటువంటి పరిస్థితులు దేశంలో లేవని తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గిరిప్రసాద్ భవన్లో జాతీయ పతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలు మరింత పేదరికంలో కూరుకుపోతున్నారని దేశ సంపద పోగుపడుతుందని తెలిపారు. ఆర్థిక అంతరాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని పాలకులు దీనిని గుర్తించడం లేదన్నారు. మతోన్మాదం పెరుగుతుందని ఉన్మాద చర్యలు ప్రజల మధ్య ఒక్యతను దెబ్బతీస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగు నర్సింహారావు, సీతామహాలక్ష్మి, శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎస్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, గాదె లక్ష్మినారాయణ, జిల్లా సమితి సభ్యులు సైదా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**-జండా ఆవిష్కరించిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**తరంగాలు /భద్రాద్రి పరతినిధి**
78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,అశ్వారావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్ తో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

## తుమ్మల క్యాంప్ ఆఫీస్ లో జెండా పండుగ

**-జండా ఆవిష్కరించిన మేయర్ పునుకోల్లు నీరజ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
భారత స్వతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం లో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ పునకొల్లు నీరజ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు స్వతంత్ర సమరయోధులను వారి యొక్క త్యాగాలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో, జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర పార్టీ అధ్యక్షులు జావేద్,తుమ్మల యుగంధర్ సాదు రమేష్ రెడ్డి, బాలసాని లక్ష్మీనారాయణ, నల్లమల్ల వెంకటేశ్వరావు,గుత్తా వెంకటేశ్వర్ రావు, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల-నరేందర్, కమర్తపు మురళి,రాపర్తి శరత్,మల్లిదు జగన్,వెంకటేశ్వర్లు, దొబ్బల సౌజన్య, ఎండి ఖాదర్ బాబా, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కార్యాలయంలో జెండా పండుగ

**-పేద విద్యార్థికి రూ.15 నగదు అందజేత**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో క్లబ్ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థికి 15 వేల రూపాయల నగదు అందజేశారు.అనంతరం బోనకల్ సమీపంలో బుద్ధ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని, మదర్ తెరిస్సా మెంటల్ రిట్రాక్టెడ్ హోమ్ ను సందర్శించి వారికి బియ్యం,పండ్లు, బిస్కెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్ పిడిజి డాక్టర్ రాఘవరెడ్డి,ఆర్ సి డాక్టర్ పూర్ణచంద్రరావు, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ మల్లికార్జునరావు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు, విశ్వేశ్వరరావు, కృష్ణారెడ్డి, దుర్గ నాగేశ్వరరావు, లక్ష్మణరావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు రాష్ట్ర మంత్రి తుమ్మల ధన్యవాదాలు



**తరంగాలు/ పాలేరు ఆర్సీ :-**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 15వ తారీకు జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేసిన జిల్లా పార్టీ నాయకత్వానికి జిల్లా శాసనసభ్యులకు జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ధన్యవాదాలు తెలిపారు అలాగే రాత్రింబగళ్లు కష్టపడి సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి నీరు పారేలా చేసిన అధికారులకు మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సీఎం పర్యటన విజయవంతం పట్ల మంత్రి తుమ్మల హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తులో కూడా మీ ప్రేమాభిమానాలు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉండాలని మీరు ఇచ్చిన స్ఫూర్తితో జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని మంత్రి తుమ్మల తెలిపారు.

## ఎస్వీఎం,సైక్లాజికల్ ,కౌన్సిలింగ్ సెంటర్ లోఘనంగా78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎస్వీఎం సైక్లాజికల్ కౌన్సిలింగ్ సెంటర్ వ్యవస్థాపకులు మరియు మానవజాతి ఎదుర్కొంటున్న ఎన్నో రకాల మానసిక సమస్యలకు ఖమ్మం పట్టణమునందు ఏకైక కౌన్సిలర్ ,ఎంఎస్ రావు ,ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఒక సామాన్య వ్యక్తి అయినటువంటి ఫ్రూట్స్ వెండర్ వీరస్వామి చేత పతాక ఆవిష్కరణ గావించి, ఒక సామాన్యునికి కూడా భారత జాతీయ జెండాను ఎగరవేసే భాగ్యం కలిగించినారు, పతాక ఆవిష్కరణ సమావేశంలో సైకాలజిస్ట్ ఎమ్మెస్ రావు ,మాట్లాడుతూ భారత దేశాన్ని ఎందరో కబళించి తమ యొక్క చెప్పుచేతల్లో ఉంచుకోగా చివరకు బ్రిటిష్ వారు 200 సంవత్సరాలు పరిపాలించారు వారి యొక్క దాస్య శంకరాల నుంచి భారతదేశాన్ని విముక్తి చేయటానికి ఎందరో గొప్ప భారతీయులు మాన ప్రాణాలను సైతం అర్పించినారు అట్టి త్యాగాల ఫలితమే నేటి స్వతంత్ర దినోత్సవం అని కొనియాడుతూ ఇట్టి స్వతంత్ర ఫలాలను భారతదేశ యువత సక్రమంగా వినియోగించుకోవాలని అదేవిధంగా భారతదేశంలో యువత



బాధ్యతాయుతమైన ప్రవర్తనను కలిగి ఉండాలని తెలియజేసినారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్ ,మాట్లాడుతూ భారతదేశము యొక్క స్వతంత్ర ఫలాలు ఇంకా సామాన్యుడికి అందుబాటులో రాలేదని సామాన్యులు కూడా స్వతంత్ర ఫలాలను అందుకునే విధంగా ప్రభుత్వాలు విధివిధానాలు రూపొందించాలని అదేవిధంగా సామాన్యులు ఓటు హక్కును వినియోగించుకునేటప్పుడు పార్టీలకు అతీతంగా వ్యక్తిగతంగా మంచివారిని ఎన్నుకోవాలని తెలియజేసినారు. ఆరింపులకు చెందిన దొరపల్లి పవన్ కుమార్ యూత్ లీడర్ మాట్లాడుతూ యువత పెడత్రోవలు పట్టడానికి కారణాలను మరియు పెడత్రోవాలు పట్టిన యువతను ఆ దారి మళ్లించే గొప్ప సైకాలజిస్టులు ఈ సమాజానికి అవసరమని తెలియజేసినారు. ఈ సమావేశంలో ప్రముఖ సామాజికవేత్త దామల్ల సత్యనారాయణ , ప్రముఖ యాడ్స్ కాంట్రాక్టర్ మీసాల నాగు ,స్వయంకృషితో జీవితంలో సక్సెస్ సాధించిన నాయుడు, మరియు సామాజిక కార్యక్రమాలలో ప్రతి దాంట్లో నేనుంటాను అని ముందుండే పాన్ షాప్ రమేష్ ,పెయింటర్స్ అసోసియేషన్ గౌరవ సభ్యులు రాజు ,రియల్ ఎస్టేట్ రంగంలో తిరుగులేని వ్యక్తిగా పేరొందిన శివ ,తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేళ బాబా సాహెబ్ అంబేద్కర్ కు అవమానం

**తరంగాలు హుజూర్నగర్ ప్రతినిధి**
స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నేరేడుచర్ల తాసిల్దార్ కార్యాలయము మరియు మండల అభివృద్ధి కార్యాలయం లో జరిగిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటం లేకుండా చేయడం ఆయనను అవమానించడమేనని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య బీఎస్పీ నాయకులు కర్రీ సతీష్ రెడ్డి సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను జనసేన జిల్లా అధ్యక్షుడు సరికొప్పుల నాగేశ్వరరావు తక్కెళ్ళ నాగార్జున తిగుళ్ల సాయి చరణ్ కల్లూరు మాజీ సర్పంచి పల్లెపంగ నాగరాజు తీవ్రంగా ఖండించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కు జరిగిన అవమానానికి నిరసనగా



నేరేడుచర్ల తాసిల్దార్ కార్యాలయం ముందు నేలపై కూర్చుని నిరసన తెలుపుతూ.... రాజ్యాంగం నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ దళితుడు కావటం వల్లనే ఈ అవమానం జరిగిందని, అంతటి మహనీయుడుని కులం దృష్టితో చూడడం నేరంతో సమానమని, ఇది కావాలని చేశారా ఎవరి ప్రోద్బలంతో అయినా చేశారా అనే విషయం పట్ల విచారణ జరిపించాలని, ఎప్పుడు లేని విధంగా భరతమాత ఫోటో పెట్టారని, భరతమాత ఫోటో పెట్టడం అభినందనీయమే అయినప్పటికీ భారత రాజ్యాంగ నిర్మాత పట్ల ఎందుకు వివక్షత అని వారు ప్రశ్నించారు గల్లీ నుంచి ఢిల్లీ వరకు అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పరమైన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో తప్పనిసరిగా అన్నిచోట్ల అంబేద్కర్ గారి ఫోటోలు పెట్టడం సాంప్రదాయంగా వస్తుందని ఆ సంప్రదాయానికి విరుద్ధంగా ఎందుకు నేరేడుచర్ల ఎండిఓ మరియు తాసిల్దార్ కార్యాలయంలో జరిగిందని వారు ప్రశ్నించారు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఈ విషయంపై విచారణ జరిపించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కాకుండా చూడాలని వారి కోరారు

## ఓబి కంపెనీలలో వర్కర్లకు పిఎఫ్ అమలు అధికారులు నిర్ధారణ తనిఖీలు చేయాలి

**-ఏరియా ఎస్ ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు**



**పినపాక /తరంగాలు**
ఓబి కంపెనీలలో వర్కర్లకు పిఎఫ్ అమలు అవుతున్నదా లేదా అనే విషయాన్ని అధికారులు తనిఖీలు నిర్వహించి నిర్ధారణ చేయాలనీ కోరుతూ మణుగూరుకు సంబంధించిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు మణుగూరు ఏరియా ఎస్ ఓ టూ జిఎం డి శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియా పీకే ఓ సి మరియు మణుగూరు ఓసీలలో మట్టి వెలికి తీత పనులు నిర్వహిస్తున్న డి ఐ ఎం పి ఎల్ 1,2 మరియు మహాలక్ష్మి ఓబి కంపెనీలలో స్థానికులు మరియు స్థానికేతర్లు సుమారు 1300 మందికి పైగా ఓబీ వర్కర్లు పనిచేస్తున్నారనీ. వీరికి భారత కార్మిక చట్టాల నిబంధనల ప్రకారం బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి (సి ఎం పి ఎఫ్) లేదా ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ (ఈ పీఎఫ్) ఏదో ఒకటి అమలు చేయాల్సి ఉందనీ గోదావరి ఖని మరియు కొత్తగూడెం ఓసి గనులలో పనిచేస్తున్న ఓబీ కంపెనీలలో కుంభకోణం జరిగిందని పిఎఫ్ జమ విషయంలో ఓబి వర్కర్లకు తీరని అన్యాయం జరిగిందని పత్రికల్లో వార్తలు వస్తున్నాయనీ ఈ సమయంలో మణుగూరులో పనిచేస్తున్న ఓబీ కంపెనీలలో కూడా ఓబీ వర్కర్లకు పిఎఫ్ అమలవుతోందా లేదా అనే విషయాన్ని ఏరియా సింగరేణి యాజమాన్యం తనిఖీ ద్వారా నిర్ధారించాల్సిందిగా ఆ లేఖలో కోరినట్లు తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత

**-అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ని చిత్తాపురం గ్రామంలో అక్రమంగాఅమ్ముతున్న మధ్యాన్ని పట్టుకొని సీజ్ చేసి అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాల ప్రకారం వలిగొండ మండలంలోని చిత్తాపురం గ్రామానికి చెందిన భీమగాని రంగయ్య కిరాణా దుకాణాన్ని తనిఖీ చేయగా అందులో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు గుర్తించి మద్యాన్ని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ తెలియజేశారు.

## ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు అందుకున్న, విజయకుమారి



**తరంగాలు/ఖమ్మం టౌన్**
ఖమ్మం ముస్తఫా నగర్ లోని శాంతినగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసిన ప్రిన్సిపాల్ విజయకుమారి గురువారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు ,కళాశాలలో విద్యార్థులకు, క్రమశిక్షణతో పాటు మంచి విద్యనందిస్తూ కళాశాలలో ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయడం వారికి నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రిన్సిపల్ విజయ కుమారి కి వారి సేవలను గుర్తించి అధికారులు ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అందజేశారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా పెండింగ్ ప్రాజెక్టు ల పూర్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తాం





## -సిఎం రేవంత్ రెడ్డి

**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
ఉమ్మడి ఖమ్మం జిల్లా పెండింగ్ ప్రాజెక్టు ల పూర్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్ల అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు. స్వాతంత్ర దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని సీఎం అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించాం.పదేళ్లు అధికారంలో ఉండి అప్పటి ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదు. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమీషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళ్లు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80, 60,40,20 శాతం పూర్తయిన ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.మంత్రి తుమ్మల కామెంట్స్.... స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హడావిడి ఉన్నా సీఎం రేవంత్ సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం కోసం వచ్చారు.గత ప్రభుత్వం 8 వేల కోట్లు ఖర్చు పెట్టారు.పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం మా ప్రభుత్వం పట్టుదలగా చేపట్టింది.యాతాలకుంట టన్నెల్ పూర్తి చేస్తే సత్తుపల్లి ట్రంక్ పరిధిలో ఆయకట్టుకు గోదావరి జలాలు చేరతాయి .జూలూరుపాడు టన్నెల్ పూర్తి చేస్తే పాలేరు కు గోదావరి జలాలు.. రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ శ్రీ రామచంద్రుడు పాదాల వద్ద ప్రకటన చేసారు అది నిజం చేస్తూ వైరా సభ.



## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### -అందరూ అభివృద్ధి చెంది నప్పుడే నిజమైన స్వాతంత్రం, ప్రముఖ లేక్చరర్ విజయలక్ష్మి



**తరంగాలు /ఖమ్మం టౌన్**
ప్రతి ఒక్కరూ అభి వృద్ధి చెందిన్నప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని శాంతి నగర్ కళాశాల లెక్చరర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఆమె ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి , ఈ సందర్బంగా ఆమె మాట్లాడాతు దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మెజార్టీ ప్రజానీకానికి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిఐ పుల్లూరి నాగయ్య , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్.నజీమా,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ, అడ్వకేట్ ప్రమీల , ఆయా సంఘాల నాయకులు జాన్ బి , స్పందన , జంగిపల్లి రవి, శ్రీనివాస్ నాయక్, వీరన్న నాయక్, మహేష్, నాగేశ్వరరావు, రవీందర్ నాయక్ ,లక్ష్మి, నాగమణి, విక్రమ్, వెంకటనారాయణ ,ప్రకాష్ ,మురళి ,పృధ్వి ,నెహ్రూ నాయక్, రమేష్ నాయక్, సతీష్ , సంజీవరావు పాల్గొన్నారు.

## గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ క్లబ్ ఆదాయం పెంచుతాం,సభ్యులకు పంచుతాం అనే నినాదాన్ని ఆచరిస్తూ తమ కమిటీ క్లబ్ ఆదాయాన్ని పెంచిందని, క్లబ్ అభివృద్ధి,సభ్యుల సంక్షేమం విషయంలో స్పష్టమైన ప్రణాళికతో ముందుకెలతామని అన్నారు. వ్యక్తులకోసం కాకుండా గౌరవ సభ్యులందరి కోసం పనిచేస్తామని ప్రకటించారు.ఒకరిద్దరు వ్యక్తులు పనికట్టుకుని క్లబ్ కార్యవర్గం పై నిరాధార ఆరోపణలు చేస్తూ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని వాటిని గౌరవ సభ్యులు గమనించాలని కోరారు.సభ్యులకిచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. మాజీ అధ్యక్షులు పీవీ మదన్ మోహన్,గడ్డం కేశవమూర్తి లు మాట్లాడుతూ గత సాంప్రదాయాలను ప్రస్తుత క్లబ్ కార్యవర్గం కొనసాగిస్తున్నదని,క్లబ్ అభివృద్ధికి తమ సహకారం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య,కోశాధికారి బొల్ల అమర్,ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్,బోడిగె శ్రీను,దుర్గాప్రసాద్,అల్లం రాజేశ్ వర్మ,యంసాని శ్రీనివాస్,జాయింట్ సెక్రెటరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్థన్,ఈసీ మెంబర్లు హరీష్,అంజి,శ్రీకాంత్,దిలీప్,ఎండీ నయీం,సంజీవయ్య,యూనియన్ నేతలు పీవీ మదన్ మోహన్,గడ్డం కేశవమూర్తి,తోట సుధాకర్,బానోతు వెంకన్న,సీనియర్ జర్నలిస్టులు శోభన్, కొత్తపల్లి రమేష్,అశ్విన్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన

### -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి



**తరంగాలు/పాలేరు ఆర్సి:-**
వైరాలో భారీ బహిరంగ సభలో మర్యాదపూర్వకంగా కలసిన రేవంత్ రెడ్డి గారిని మరియు తుమ్మల నాగేశ్వరావు గారిని మరియు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి కలవటం జరిగినది

## హన్మకొండ జయ నర్సింగ్ కాలేజి లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హన్మకొండ జయ నర్సింగ్ కాలేజి లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ... ఈనాటి తరం వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని , దేశ అభివృద్దిలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని మన దేశ స్వాతంత్ర్య సౌభాత్రుత్వాన్ని కాపాడాలని శాంతికి ప్రతిరూపంగా నిలవటాలని క్రుషిచేయాలని పూజ్య బాపూజీ మహాత్ముడి ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు నిలవటాలని ప్రయత్నం చేయాలని ఏఐసిసి సభ్యులు సీనియర్ కాంగ్రేస్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షిస్తూ...స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కూర వెంకట్, ఉపాధ్యక్షులు మార్క విజయ్ 8 వ డివిజన్ అధ్యక్షులు తక్కల్లపల్లి మనోహర్‌రావు,యండి ఇబ్రహీం పరిపాలనా కార్యదర్శి ,ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ మైదానంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హనుమకొండ జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ దర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండ సురేఖ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు,ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, వరంగల్లు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్,నగర పాలక సంస్థ కమిషనర్ అశ్వనీతానాజీ వాకాడే ,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది,స్వాతంత్ర్య సమరయోధులు,ప్రజలు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**